

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 27, ఆగస్టు 2024 పేజీలు : 4

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుంది
- జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి
- పాల్వంచ నూతన ప్రెస్ క్లబ్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసినా వాటిని పట్టించుకోమని, జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు తో కలిసి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడా గతంలో జర్నలిస్టు ద్వారానే ప్రజా క్షేత్రం లోకి వచ్చారని, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర వారిదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవుపలికారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

● భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్

4లో..





## హైడ్రా తరహాలోనే కొత్తగూడెంకు "కెడ్రా" కావాలంటున్న ప్రజలు

- డబ్బు, పలుకుబడి ఉంటే చాలు " శిఖం " భూమిలో నైనా భవనం కట్టేయొచ్చు
- శిఖం భూమిలో ఒక బడా నేత కడుతున్న బహుళ అంతస్థుకు... అధికారుల అండదండలు..?
- బఫర్ జోన్ లో కూడా బహుళ అంతస్థులు కట్టేయొచ్చు ,అడిగే వారు ఎవరు..?
- వడ్డించే వాడు మనోడైతే ఆఖరి బంతిలో కూడా అన్ని వచ్చేస్తాయన్న చందంగా పెద్దల తీరు..

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** వడ్డించే వాడు మనోడైతే ఆఖరి బంతి లోనైన అన్ని వచ్చేస్తాయన్న చందంగా ఉంది ప్రభుత్వ పెద్దల తీరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి గ్రామపంచాయతీ విద్యానగర్ కుంట చుట్టూ పెద్దల ,పలుకుబడి ఉన్న బడా నేతల బహుళ అంతస్థుల కట్టడాలను..పంచాయతీ సిబ్బంది తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి అనంతరం అక్కడ తిరిగి కట్టడాలు జరుపుతున్నా,ఇటు రెవెన్యూ కానీ అటు ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తూ ...పరోక్షంగా అక్రమార్కుల పక్షాన నిలబడి ప్రభుత్వ నిబంధనలను

మిగతా2 లో..

## వైభవోపేతంగా ఉట్టికొట్టే కార్యక్రమం

హుషారుగా పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దంపతులు

4లో..



# హైడ్రా తరహాలోనే కొత్తగూడెంకు “కెడ్రా” కావాలంటున్న ప్రజలు



తుంగలో తోక్కుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలోని పురాతన చింతల చెరువు కబ్జా కోరల్లో చిక్కుకుంది. గతంలో చింతల చెరువు 18.8 ఎకరాల్లో ఉన్న చెరువును అక్రమార్కులు కబ్జా చేసి 6ఎకరాలకు మిగిల్చారు. ఈ చెరువు వల్ల గతంలో కొన్ని వందల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉండేది.. కానీ అక్రమ కట్టడాలు ,కబ్జా కొరోల్లో చిక్కుకుని ఇప్పుడు ఒక మురికి కూపం లా తయారైంది. ఈ చెరువు కు గతంలో ఉన్న ఓవర్ ఫ్లో తూములను సైతం ఆక్రమించి మూసివేటడంతో , వర్షాకాలంలో చెరువు నిండి నీరు వెళ్లేందుకు దారి లేక ప్రధాన రహదారిని ముంచి దిగువ ఉన్న ఇండ్లలోకి వరద చేరుతోందని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారిన, అధికారులు మారిన ఇటువంటి కబ్జాలను అడ్డుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### అసలు హైడ్రా అంటే ఏమిటి .....

హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరలో ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, నాలాల భూముల కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు తెలంగాణ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు హైడ్రాను రంగంలోకి దించింది.

### హైడ్రా లాగాలే కొత్తగూడెం కు” కెడ్రా” తేవాలి...?1

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ లాంటి చట్టాన్ని కొత్తగూడెం ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం అలాగే పాల్వంచలోని ఎన్నో చెరువుల ,నాళాలు, వక్ఫ్, దేవాదాయ భూములు కబ్జా కు గురయ్యాయి. అక్రమార్కులు తమ ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ భూములను ,చెరువు లను ,చెరువు శిఖం భూములను,వక్ఫ్, దేవాదాయ భూములను యథేచ్ఛగా ఆక్రమించి బడా కట్టడాలు ,ప్లాట్లుగా మార్చి అమ్మకాలు చేశారు. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు శిఖం భూముల్లో పెద్ద పెద్ద కట్టడాలకు అనుమతులు లేకున్నా యథేచ్ఛగా రాజకీయ నాయకుల, అధికారుల అండదండలు ఉండడంతో చెరువు శిఖం భూముల్లో వాణిజ్య సముదాయాలను ఏజెన్సీ1/70 యాక్ట్ ఉండగా అక్రమ కట్టడాలు నిర్మించి యధేచ్ఛగా అక్రమాలకు తెర తీశారు. అందుకే హైడ్రా తరహాలోనే కెడ్రా (కొత్తగూడెం డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ )లాంటి చట్టాలను తెచ్చి ఇక్కడి చెరువులను రక్షించి ,ప్రభుత్వ భూములను రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### ఏజెన్సీ నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనేతరులు భారీ నిర్మాణాలు

ఏజెన్సీ నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనేతరులు భారీ నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది. అధికారుల ఉదాసీనత వల్ల చెరువులు, కుంట శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. శిఖం భూములతోపాటు చెరువుకట్ట కిందనే ఉన్న వ్యవసాయ భూములను ఇళ్ల స్థలాలుగా మార్చేస్తున్నారు. చెరువు శిఖం భూముల్లో చేపట్టే బహుళ అంతస్థుల నిర్మాణాలు ప్రమాదకరమని తెలిసినా సంబంధిత అధికారులు సదరు కట్టడాలను నిర్మాణదశలోనే ఉన్నా పట్టించుకోక ,వాటికి ఇంటి నెంబర్లు ఇచ్చి పన్ను లు వసూలు చేయడం, కరెంటు మీటర్లు ఇవ్వడంతో ఆక్రమణల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. చెరువు శిఖంలో పట్టా భూములు ఉన్నా అవి వ్యవసాయానికే తప్ప ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు సూచిస్తున్నా..... అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారో లేక డబ్బు పలుకుబడి ఉన్న వ్యక్తుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిపోయారో నని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే విద్యానగర్ కాలనీ లో ఒక ప్రజాప్రతినిది నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణాన్ని నిలిపివేసిన అధికారులు ,అక్కడి నుంచి కూతవేటు దూరంలో కడుతున్న నిర్మాణాలు కనబడట్లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ప్రాంతంలో కొద్ది నెలల క్రితం గిరిజనేతరుడు నిర్మించిన భవనాన్ని కోర్టు ఆదేశాలతో నిలిపివేశారు. జిల్లా కేంద్రంతో పాటు సుజాత నగర్ ,పాల్వంచ మండలాల్లో కూడా శిఖం భూములను ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరిపి అట్టి ప్లాట్లలో యథేచ్ఛగా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ తతంగమంతా రెవెన్యూ అధికారుల తెలీదా అంటే అన్ని తెలుసు కానీ బడాబాబుల, రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబిమ్మలుగా మారి అక్రమార్కులతో చేతులు కలిపి తమ పబ్బం గడుపుకునేందుకు వారికి అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతో చెరువులకు శిఖం హద్దులు నిర్ణయించాల్సిన సంబంధిత శాఖాధికారులు మాత్రం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ,వారికి ఇలాంటి విషయాలు అసలు వారి దృష్టికి రాలేదన్నట్లు వ్యవహరిస్తున్నారు.

గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్ పలుసార్లు హద్దులు నిర్ణయించి బఫర్ జోన్లను కాపాడాలంటూ ఆదేశించినా రెవెన్యూ శాఖ కాలయాపన చేస్తోందని పలువురు వాపోతున్నారు. చుంచుపల్లి మండలంలోని ఏజెన్సీ పరిధిలోని రూ.కోట్ల విలువైన భూములకు కేజీఎం రోడ్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి పక్కనే జీవి మాల్ కు సమీపంలో ఉన్న చింతల చెరువు కట్ట కింద ఉన్న వ్యవసాయ భూమి కనుమరుగు కాగా వ్యవసాయేతర భూమిని కూడా ఏజెన్సీ నిబంధనలను తుంగలో తొక్కి ఇళ్ల స్థలాలు ,భారీ షాపింగ్ కాంప్లెక్స్ లుగా మార్చేందుకు పెద్ద పెద్ద కట్టడాలను కడుతున్నారు.

బఫర్ జోన్ కింద ఉన్న భూమిలో కడుతున్న కట్టడాలపై అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా స్థాయి అధికారి కలెక్టర్ ,మరియు ఎస్పీ దృష్టి సారించి ఇటువంటి అక్రమనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తాజా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**-కాట్నపెల్లిలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుక**



**చొప్పదండి /కరీంనగర్,, ఆగస్టు26 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని కాట్న పెల్లి గ్రామంలో శ్రీకృష్ణుడుని పుట్టినరోజు సందర్భంగా అక్కడ ఉన్న యువతకు, యూత్ పిల్లల కోరిక మేరకు ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపిటిసి కట్టెకోల తార –లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ ఉన్న యూత్ తో స్వీట్ పంపిణీ చేసి పటాకులు పేలుస్తూ అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కాట్నపెల్లి గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా గోకులాష్టమి

**- వేదబ్రాహ్మణోత్యములచేయజ్ఞంనిర్వహణ**
**- శ్రీకృష్ణునివేషాదారనలోఅలరించినపలువురు చిన్నారులు**






**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 26/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తోపాటు మున్సిపల్ కేంద్రంలోని గండి మా సాని పేటలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వే డుకలు కన్నుల పండగగా జరిగాయి పట్ట ణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆల యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.విశ్వహిందూ ప రిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణా ష్టమి వేడుకలలో భాగంగా చిన్నారులు శ్రీ కృష్ణుని వేషధారణలో అలరించారు, కాగా ఉదయం వేణుగోపాల స్వామి ఆలయంలో వేద బ్రాహ్మణోత్ములచే లోక కళ్యాణార్థంయ జ్ఞ కార్యక్రమం నిర్వహించారు అనంతరం గోమాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ని ర్వహించారు.చిన్నారులతో ఉట్టి వేడుకలు నిర్వహించగా,చిన్నారులంతా చిన్ని కృష్ణు ని వేషాధారణలతో పాల్గొని ఉట్టిని కొడు తూ కేరింతలు కొట్టారు. అనంతరం ఆల యానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేశారు.గండి మాసాని పే ట గ్రామంలో శ్రీ కృష్ణుడి ప్రతిమకు పూజలు నిర్వహించి ఊరేగింపు చేసి గ్రామంలో కొల లు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారుఈ కార్యక్ర మంలో పూజారి ప్రణయ్ ఆలయ ధర్మకర్త సిద్ది శ్రీధర్ గుప్త, విశ్వహిందూ పరిషత్ ప్రతి నిధులు తులసీదాస్ వినోద్ నవీన్ చారి భ రత్ విజయ్ తదితరులుపాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తిగా ఘనంగా శ్రీకృష్ణ జన్మామష్టమి వేడుకలు





**నాగర్ కర్నూల్ ఆగష్టు 26(అక్షరం న్యూస్):**

శ్రీ కృష్ణ జన్మమాష్టమి సందర్భంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తిగా ఘనంగా నిర్వహించారు జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలో ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాధ కృష్ణ వేశాదరణతో చిన్నారులు ప్రజలను ఆకట్టుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీకృష్ణ అవతారంలో లోక కళ్యాణ కోసం మానవ సంబందాలు కుటుంబ పాలన వ్యవస్థగూర్చి తెలిపారు. జిల్లాకేంద్రంలోని పూజరి తెలిపారు. ఈకార్యక్రమాలో ఆయా గ్రామాల పెద్దలు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందించిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 26 (అక్షరంన్యూస్):**

ఇటీవలే కూసుమంచి మండలం లోక్యాతండా కు చెందిన వడిత్య రాంబాబు వికలాంగుడు అయినప్పటికిని కుటుంబ సభ్యుల మీద ఆధారపడకుండా కూసుమంచి మండల కేంద్రంలో విబిఆర్ మొబైల్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల షాప్ పూర్తిగా దగ్ధం అయింది సుమారు 5 లక్షల మేర నష్టం జరగగా... రాంబాబు స్థానిక శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియపరచగా వారు స్పందించి 50,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# వైరాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

**ఖమ్మం /వైరా ఆగస్టు 26 (అక్షరంన్యూస్):** వైరా పట్టణంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు రాధా గోపికల వేషధారణలు వేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటిలో మహిళలు శ్రీకృష్ణుని బొమ్మలకు నెమలి పించం మెడలో ముత్యాల హారాలు వేసి అచ్చం చిన్నకృష్ణుడి లా ఉయ్యాలలో ఉంచి పూజలు నిర్వహించారు. రకరకాల పిండి వంటలు తయారుచేసి నైవేద్యంగా పెట్టారు గ్రామాల్లో పట్టణంలో యువత ఉట్టి కొట్టి సంబరాలు కోలాహాలంగా నిర్వహించారు. వైరాలోని కోదండ రామాలయం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి జగద్గురు మహాసంస్థానం పాత శివాలయంలో సందర్భంగా స్వామివారికి త్రిశూల పాశుపత విధానంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు భక్తులకు శ్రీ కేతముక్కల సురేష్ శర్మ కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టం తిధినాడు శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకను జరుపుకుంటారని ఈ పవిత్రమైన రోజు ప్రపంచవ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటారు అని వివరించారు హిందూ ఇతిహాసాలతో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడు జన్మ దినమును జన్మాష్టములు లేదా గోకులాష్టమని పిలుస్తారని తెలిపారు కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణ ని పూజిస్తారని శ్రావణ మాసంలో లభించే పళ్ళు అటుకులు బెల్లం

కలిపిన వెన్న పెరుగు మేగడ స్వామికి నైవేద్యంగా పెడతారని తెలిపారు ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తాడని అందుకే ఆయనను అందరూ తమ ఇష్టదైవం కొలుస్తారని తెలిపారు.





# అర్హులకు రుణమాఫీ అందేలా చూడాలి



**- వ్యవసాయ అధికారులు రైతుల ఇంటి వద్ద కువెళ్లి రైతుల వివరాలు సేకరించాలి**

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**


**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 26/అక్షరంన్యూస్:** అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ అందేలా చూడాలని ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు అన్నారు సోమ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో ఆయనసమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇండ్లకు వెళ్లి రై తుల వివరాలను సేకరించాలని ఆదేశించా రురుణమాఫీకానీ రైతులు ఎటువంటి అ నుమానాలు పెట్టుకోవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీఅందజేసెలా ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఈ సందర్భంగా ఆయ న రైతులకు భరోసా కల్పించారు నియోజక వర్గంలోని 29,739మంది రైతులకు 205 కోట్ల రుణమాఫీ జరిగిందని టెక్నికల్ఇష్యూ ల కారణంగా రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం పంటరుణమాఫీ అనే యాప్ ని రూపొందించిందనిఈ యాప్ ద్వారా మంగ ళవారంనుండి రుణమాఫీ కానీ రైతుల న మోదు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలి పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులుకురుమ సాయి బాబా నాగం గోపి కృష్ణ వినోద్ గౌడ్ గాదే తిరుపతిపప్పు వెంక టేశం,యన్ యస్ యు ఐ నాయకుడు నా గం శ్రీనివాస్ లిగంపెట్ నాయకులు నార గౌడ్ పతియొద్దిన్ నాగిరెడ్డి పెట్ మండలా ల పార్టీ నాయకులు అభిమానులు పాల్గొ న్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం






(మొదటి పేజీ తరువాయి)



వైఎస్ ఆర్ హయాంలో హైదరాబాద్ నగరంలో 72 ఎకరాల భూమిలో 1,050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీ లో భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో ఈ స్థలాలను జర్నలిస్టులకు అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని....తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటు వంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కేటిపిఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏ అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీష్,వాజిద్, వై శ్రీనివాసరావు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యేర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శిలు దొడ్డ రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 1535 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు అంకిరెడ్డి నరసిం హారావు, ఏఎన్ఐ నేషనల్ మీడియా సభ్యులు ఆర్ ఉప్పల్ పలువురు నాయకులు పాల్గొన్నారు. నాయకులను పలువురు శాలువాలు పూలమాల తో సత్కరించారు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెమెంటోలు అందజేశారు..

---

# వైభవోపేతంగా ఉట్టికొట్టే కార్యక్రమం



**జ్యోతి నగర్ / పెద్దపల్లి జిల్లా /అక్షరం న్యూస్ :** గోదావరిఖని చౌరస్తాలో సోమవారం రాత్రి అత్యంత వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం నగర యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దంపతులు పాల్గొన్నారు. పుట్టి కొట్టడానికి స్వయంగా ఎమ్మెల్యే పాల్గొనడం విశేషం. రంగురంగుల పేపర్లు విద్యుత్ దీపాల కాంతి మధ్య ఈ కార్యక్రమం కనుల పండువ గా జరిగింది. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి స్థానికులు హాజరుకాగా నాయకులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం అధ్యక్షుడు రవి ప్రధాన కార్యదర్శి ఎం లింగయ్య యాదవ్ నిర్వహించగా ఏసీపీ రమేష్ గోపు ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



